GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 01 -05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## పరీక్ష రాసేందుకు వచ్చి..

మేడ్చల్, ఏప్రిల్ 30:గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ విద్యార్థిని మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం%ొ% కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం నల్లమడుగుల తండాకు చెందిన ధనావత్ అర్చన(16) తన అన్నతో కలిసి మంగళవారం సాయంత్రం సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో టీజీఈఏపీసీఈటీ(ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) రాసేందుకు బైక్‌పై వచ్చింది. పరీక్ష రాసిన అనంతరం రాత్రి కండ్లకోయలో తన బంధువుల ఇంట్లో ఉండి, బుధవారం తెల్లవారుజామున అన్నతో కలిసి అర్చన తిరుగు పయనమైంది.




## త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సమావేశాలు

భూభారతితో నిర్ణీత గడువులోపు భూ సమస్యలు పరిష్కారం

రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు

వ్యక్తికి ఆధార్ భూమికి భూదార్

జియో కోఆర్డినేషన్ తో భూ పటం, సరైన సరిహద్దులు

ఉచిత న్యాయ సేవలు కలెక్టర్ క్రాంతి వల్లూరు



3లో

## ఇది మునుగోడు ప్రజల ఇల్లు,ఇది మన అందరి ఆస్తి : ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి

### ఆధునీకరించిన క్యాంప్ కార్యాలయం ప్రారంభం

మునుగోడు క్రైమ్ మిర్రర్ : పార్టీలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందించడానికి పేదల సమస్యలు బాధలు చెప్పుకోవడానికి ఒక వేదిక క్యాంప్ కార్యాలయం అని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని అదనపు గదుల నిర్మాణంతో పాటు ఆధునీకరించిన ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంను ఎంఎల్ఏ

## నల్ల బెల్లం తరలిస్తున్న కార్ పట్టివేత

6లో




# త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సమావేశాలు

**సంగారెడ్డి (క్రైమ్ మిర్రర్):** నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ – 2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. ఐ గుమ్మడిదల ,జిన్నారం మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై బుధవారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధరణి రికార్డులను భూ భారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. ప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతు%శీ%న్నదన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, పఠాన్ చెర్వు నియోజకవర్గం ప్రత్యేఅధికారి, దేవుజా, ఆర్డిఓ రవీంధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , తహసిల్దార్లు పరమేష్, బిక్షపతి రెవెన్యూ అధికారులు,రైతులు, రైతు సంఘాలు, మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వర 892 వ జయంతి ఉత్సవాలు

**అబ్దుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహాత్మా బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలు వనస్థలిపురం బసవేశ్వర విగ్రహం వద్ద బసవేశ్వర సేవా సమితి మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాల నిర్వాహక కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ గౌడ్,జిట్టా రాజశేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్, స్థానిక సమాజాల నాయకులు చింతల రవి,సంజయ్ కుమార్, ప్రభృతులు మహాత్మ బసవేశ్వరుడికి పూలమాలను వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సేవా సమితి అధ్యక్షులు ఏం ప్రభాకర్, నిర్వాహ కమిటీ అధ్యక్షులు, దీపావళి శ్రవణ్ కుమార్, దీపావళి చంద్రప్ప,దీపావళి ప్రభాకర్,ఎన్ మల్లికార్జున అప్ప,సబ్జీ భద్రప్ప,లాల్ కోట వీరప్ప,బాలు మహేంద్ర, మల్లికార్జున్, కుశాల్ కుమార్, తీర్థయ్య స్వామి,దివాకర్ లింగం,కే,సంగప్ప,బెన్నూర్ శైలేష్,పంచాక్షరి, కే రాజేందర్, విజయ్,ఎన్ సంతోష్,పవన్ జిరిగే, విజయప్ప, మల్లప్ప, అమర్ స్వామి, మధు గౌడ్, లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సకల మానవాళికి కళ్యాణకారకుడని మహా మానవతావాదని, ప్రప్రదమ సంఘసంస్కర్త, సమతావాదని పేర్కొంటూ నాటి రోజుల్లో బసవన్న తాడిత పీడిత, నిమ్న బలహీన వర్గాలవారికి భక్తి భావాన్ని కలిగించటమే కాకుండా వారికి పరమేశ్వర స్వరూపమైన ఇష్ట లింగాన్ని వారి మెడలో ధరింపజేసి వారందరూ స్వయంగా ఏకాంతంగా మనసుతో పరమేశ్వరుడుని పూజించుకోవచ్చునన్నారు.భగవంతుడు, భక్తుని మధ్య మరో అనుసంధానకర్త అనగా పూజారి ఉండాల్సిన అవసరం ఉండకూడదన్న విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించారన్నారు. మనిషికి ,మనిషికి నాటి రోజుల్లో వివక్షత ఉండేదని, ఇటువంటి సామాజిక వివక్షతను తొలగించడానికి అన్ని వర్గాల వారికి సమాన ప్రాతినిధ్యాన్ని ఇవ్వడమే కాకుండా స్త్రీలను కూడా సమాన భావంతో చూడాల్సిన అవసరం ఉందని వారికి సమానమైన హక్కులను, భావ ప్రకటనా స్వేచ్ఛను, తాను కల్పించడమే కాకుండా, తన వల్ల ప్రభావితం చెందినవారిని తీర్చిదిద్దారన్నారు.



## రిటైర్మెంట్ అనేది వయస్సుకు మాత్రమే....ప్రజాసేవకు కాదు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** గాజుల రామారం సర్కిల్ కార్యాలయం లో నిర్వహించిన శానిటేషన్ జవాన్ గజేందర్ బాబు పదవీ విరమణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రిటైర్మెంట్ అనేది వయస్సుకు మాత్రమే....ప్రజాసేవకు కాదని అన్నారు. గజేందర్ బాబు గత నలభై ఏళ్లుగా తన సేవలకు ప్రజలకు అందిస్తూ కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఉద్యోగి సేవలు పదవీ విరమణ తర్వాత కూడా ప్రజలకు అవసరమని, వారు ఆయురారోగ్యాలతో సంపూర్ణ జీవితం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహాత్మా బసవేశ్వర 892 వ జయంతోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు (క్రైమ్ మిర్రర్):** శ్రీ మహాత్మా బసవేశ్వర 892 వ జయంతోత్సవాలు అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని మునగనూరు శ్రీ మహాత్మా బసవేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివ సాయిరాం కాలనీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో ఘనంగా బుధవారం అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని జయంతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మహాత్మా బసవేశ్వర ఈశ్వర చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలి రావడంతో ప్రాంగణం జనసంద్రంగా మారింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక మాజీ కౌన్సిలర్ మోహన్ గుప్తా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, సుభాష్ పాటిల్, రాజు సోలాపూర్, సుభాష్, సంతోష్ బుక్కా, కపిల్ సాయిగావ్, ప్రభాకర్, రాజేష్ ముక్కాడ్, కోట సోమయ్య, రాజప్ప గండి, సిద్ధం గోటికి, విజయ్, మూర్కే పాల్గొన్నారు.

## సర్వే నెం. 109 భూముల రైతుల కు న్యాయం చేయండి

**పటాన్ చెరు/(క్రైమ్ మిర్రర్):** గుమ్మడిదల మండల పరిధిలోని సర్వే నెం. 109 భూముల వివాదం రైతులను తీవ్రంగా నష్టపరిచిందని, వారికి ప్రస్తుత భూమి విలువ ఆధారంగా కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరును కోరారు. బుధవారం రోజు భూభారతి అవగాహన సమావేశానికి వచ్చిన ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. గుమ్మడిదల గ్రామంలో ఉన్న సర్వే నం. 109 లో మొత్తం 152 ఎకరాల భూమిని రైతులకు అసైన్మెంట్ భూములుగా కేటాయించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అదే భూమిని ఐటీ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం నోటిఫై చేసింది. రైతులు అభివృద్ధికి అనుకూలంగా స్పందించారని గోవర్ధన్ రెడ్డి గుర్తుచేశారు. గత ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ పూలింగ్ విధానంలో, ఒక్కో ఎకరాకు 600 గజాల ప్రత్యామ్నాయ భూమి ఇవ్వాలని నిర్ణయించడంతో రైతులు ముందుకు వచ్చారు.డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పలువురు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పదవ తరగతి పరీక్షల్లో చిట్యాల పట్టణానికి చెందిన లయోలా స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో లయోలా టెక్నో స్కూల్ విద్యార్థులు ఏనుగు మోహన 570, గుంటోజు సిరిచందన 567 మార్కులతో ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించగా, 565 మార్కులతో నేరడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కర్నాటి శృతి 3వ ర్యాంక్ సాధించింది. 564 మార్కులతో లయోలా పాఠశాల కి చెందిన ఉట్ల జ్యోష్న 4వ ర్యాంక్ సాధించింది. మండలంలో మొత్తం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుండి 469 మంది పరీక్షలకు హాజరుకాగా 465 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 99శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు శభాష్ అనిపించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారి ఉత్తీర్ణతకి కృషిచేసిన పాఠశాలల ఉపాధ్యాయులకు ఎంఈవో పి. సైదా నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. మండల 1,2,4 వ ర్యాంకులు సాధించిన లయోలా టెక్నో స్కూల్ విద్యార్థిని లను పాఠశాల చైర్మన్ సుందర్ రాజు, మున్సిపల్ జమీరుద్దీన్, డైరెక్టర్లు కిరణ్, వెంకన్న, శ్రవణ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## తెలంగాణ విద్యారణ్య హైస్కూల్ పది ఫలితాలలో విజయదుందు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి:** ఖమ్మం నగరంలోని తెలంగాణ విద్యారణ్య హై స్కూల్ స్థాపించిన కొద్ది సంవత్సరాలలోనే అసలు ఫెయిల్యూర్ అనే మాట లేకుండానే నూటికి నూరుపాళ్లు సామాన్య మైన విద్యార్థులను సైతం అన్ని విషయాలలో ఉన్నతంగా తీర్చిదిద్ది గతం లో మాదిరి గానే విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని , ఆత్మ విశ్వాసాన్ని అందరూ గర్వించే విధంగా నేడు ప్రకటించిన పదవ తరగతి పరీక్షల్లో అన్ని ఫస్ట్ క్లాస్ లో సాధించిన విద్యార్థులకు డాక్టర్ శీలమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ శీలం పాపారావు అభినందనలు తెలిపారు . అదేవిధంగా ఈ ఘనత సాధించినందుకు స్కూల్ కరెస్పాండెంట్ శీలం శ్రీవిద్యని , ప్రిన్సిపాల్ అఫ్జల్ ని , స్కూల్ ఉపాధ్యాయులను మరియు స్టాఫ్ ను ప్రత్యేకంగా అభినందించి స్వీట్స్ అందరికీ పంచుతూ అన్నదాన్ని వ్యక్తం చేశారు



# ఇది మునుగోడు ప్రజల ఇల్లు,ఇది మన అందరి ఆస్తి : ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు..అధికారిక క్యాంప్ కార్యాలయంలో తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తో కలిసి గృహ ప్రవేశం చేశారు..నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద యెత్తున తరలివచ్చారు..ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈరోజు ప్రారంభించిన ఇల్లు మునుగోడు ప్రజల ఇల్లు అని,ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి మార్తుంటాయని అధికారం శాశ్వతం కాదని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు చర్చించడానికి ఇది ఒక వేదికగా మారుతుందన్నారు.. ఇందిరమ్మ గృహల మంజూరు ఆశంపై నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్లో నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.నిజమయిన లబ్దిదారుల పేర్లు రావడం లేదని ఎంఎల్ఏ దృష్టికి తీసుకువచ్చారు.మొదటి విడత అత్యంత నిరూపేదలయిన పెదవాళ్ళకు మంజూరు చేస్తామని,తర్వాత విడతలవారీగా ప్రతి ఒక్కరికీ ఇల్లు వచ్చేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు...డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు ఆర్డీఓ శ్రీదేవి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నా కైలాష్ నేత,మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ,రాష్ట్ర నాయకులు నారబోయిన రవి,పాల్వాయి చెన్నారెడ్డి,బిమనపల్లి సైదులు,మేకల ప్రమోద్ రెడ్డి,పాల్వాయి జితేందర్ రెడ్డి,మిరియాల వెంకటేశ్వర్లు,పందుల నర్సింహ,జక్కల శ్రీను,తాటికొండ సైదులు,జిట్టగోని యాదయ్య,సాగర్ల లింగస్వామి,పందుల భాస్కర్,ఆరేళ్ల సైదులు,వివిధ మండలాల నాయకులు,వివిధ శాఖల అధికారులు,మాజి ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు..

# ఇటీవల మరణించిన గంధ మల్ల యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చిన్ననాటి స్నేహితులు

- మానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థులు
- కుటుంబాన్ని పరామర్శించి,25 వేలు ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులు, (మహిళ) స్నేహితురాలు
- స్నేహితులంటే ఇలా ఉండాలని ప్రతి ఒక్కరికి చాటి చెబుతున్న నర్మెట్ట పదవ తరగతి విద్యార్థులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్) :** ఇటీవల మరణించిన గంధ మల్ల యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పూర్వ విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. జడ్పిహెచ్ఎస్ 1998-1999 బ్యాచ్ నర్మెట్ట లో పదవ తరగతి చదివిన చిన్ననాటి విద్యార్థి మిత్రులు గంధ మల్ల యాదగిరి నివాసానికి విచ్చేసి ఆయనకు ఆత్మ శాంతించాలని సంతాపం తెలియజేశారు. మిత్రులు మాట్లాడుతూ గంధ మల్ల యాదగిరి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అదేవిధంగా వాళ్ళ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటూ అదేవిధంగా పదవ తరగతి చదివిన 26 సంవత్సరాలు అవుతున్న తోటి మిత్రులు, మహిళ స్నేహితురాలు, తోచిన సహాయం చేసి ఆ కుటుంబానికి 25 వేలఆర్థిక సాయం ఇచ్చి ఆ కుటుంబ సభ్యులకు అండదండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంతం వెంకటేశ్వర్లు, ఎండి రజాక్, సుద్దాల లింగారెడ్డి, దయాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, సునంద రెడ్డి, మహంకాళి నర్సింలు, బందారం భూమయ్య గౌడ్, కుటుంబ సభ్యులు తోటి చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా కుల గణన హర్షదాయకం

**బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షుడు మేకల రాజేందర్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** దేశంలో మొట్టమొదటిసారిగా బీసీ కుల గణన చేస్తాననీ ప్రకటించడం పట్ల బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ కి బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు. దేశానికి స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ ప్రభుత్వం జరిపిన కులగణనను మాత్రమే బీసీలకు దిక్కుగా నిలిచింది. ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో రాష్ట్రాలలో బీసీల జనాభా 50% మించి ఉన్న కూడా రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన కల్పించకపోవడం తో బీసీలు నష్టపోతు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర



మోడీ నాయకత్వంలో ప్రభుత్వం దేశవ్యాప్తంగా జరిపే జాతీయ జన గణనలో కులగలను కూడా చేస్తామని ప్రకటించడం చాలా హర్షనీయమని బిసి సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షుడు మేకల రాజేందర్ అన్నారు.

# పది ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో నాగర్ కర్నూల్ 13వ స్థానం

- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే మొదటి స్థానం
- వరుసగా 8 సార్లు మొదటి స్థానం కైవసంం
- సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, కేజీబీవీలు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూలు జిల్లా పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మరోసారి సత్తాచాటింది. బుధవారం విడుదలైన ఫలితాల్లో నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు 96.83 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 13వ సానం కైవసం చేసుకున్నారు. గత ఏడాది జిల్లా 23వ స్థానంలో నిలువగా, ఈ ఏడాది 10 స్థానాలు ఎగబాకి 13వ స్థానానికి చేరింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే గత 8 సంవత్సరాలుగా వరుసగా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంటూ నాగర్ కర్నూలు జిల్లా కొనసాగుతూ చరిత్ర సృష్టిస్తుంది. గత ఏడాది 91.57 శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లా ఈ ఏడాది 96.83 శాతం సాధించి రాష్ట్ర స్థాయిలో 13వ స్థానంలో నిలిచింది. 100 పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు. జిల్లాలో 100 పాఠశాలలు పదోతరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాయి. ప్రభుత్వ యాజమాన్య పరిధిలో 60 పాఠశాలలు, ప్రైవేట్ యజమాన్యంలోని 40 విద్యాసంస్థలు ఇందులో ఉన్నాయి. ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి 10,530 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 10,196 ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలోని 20 కేజీబీవీలో 10 కేజీబీవీలు 100% ఉత్తీర్ణత సాధించగా, మరో 10 కేజీబీవీలు 98 శాతానికి పైగా ఉత్తీర్ణత శాతం సాధించాయి. జిల్లాలో 131 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటివరకు 30 కి పైగా పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి.

**ఈ సారీ బాలికలదే పైచేయి**

ఈ ఏడాదీ బాలికలే పైచేయి సాధించారు. 5230 మంది బాలురు, 5300 మంది బాలికలు కలిపి 10,530 మంది పరీక్షలు రాశారు. బాలురు 5013 (95.85 శాతం) మంది, బాలికలు 5183 (97.79 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 2023-24 విద్యా సంవత్సరంలో మొత్తం 10,507 మంది పరీక్షలు రాయగా 9621 మంది (91.57శాతం) ఉత్తీర్ణత సాధించారు.

**పటిష్ట ప్రణాళికతో...**

పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో 13వ స్థానంలో నిలవడానికి జిల్లా విద్యాశాఖ ప్రణాళికా బద్ధంగా కృషి చేసింది. జిల్లా విద్యాశాఖాధికారి, ఇతర అధికారులు పాఠశాలల పునఃప్రారంభం నుంచి పదో తరగతిపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ విద్యా సంవత్సరంలో సెప్టెంబర్ నుంచే ఉదయం, సాయంత్రం పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. హెచ్ఎంలు, సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చేలా పర్యవేక్షణ చేశారు. 100 రోజుల ప్రణాళికను అమలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చర్యలు చేపట్టారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంల నుంచి ఆర్జేడీ స్థాయి వరకు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చారు. డిసెంబర్లో సిలబస్ పూర్తి చేసి, ప్రతి రోజూ రివిజన్ చేపట్టారు. జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ (డీసీఈబీ) ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టెస్టులు తయారు చేసి విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించారు. ఫలితాలు సంతృప్తికరం టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలో నాగర్ కర్నూల్ జిల్లా 13వ స్థానంలో నిలిచింది. గతేడాది 23వ స్థానంలో ఉండగా అది 10 స్థానాలు పైకి చేరి 13వ స్థానాన్ని సాధించాం. ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయి. సంతోషంగా ఉంది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ప్రత్యేక తరగతులు, నిత్యం పరీక్షల నిర్వహణతోనే ఈ ఫలితాలు సాధించాం. ఈ విజయంలో భాగస్వాములైన హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు అభినందనలు

**- ఎ.రమేష్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి**

పది ఫలితాలపై జిల్లా విద్యాశాఖలో మిఠాయిలు పంచుకున్నారు.

ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు జె శ్రీనివాస్ రెడ్డి, డీఈఓ రమేష్ కుమార్ ను శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంచుకుని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసి రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ప్రధానోపాధ్యాయులు, తిరుపతయ్య, హనుమంత్ రెడ్డి, లక్ష్మారావు, జి సి డి ఓ శోభారాణి, ఏయంఓ షర్ఫుద్దీన్ టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, వెంకటేశ్వర్ల శెట్టి, పదో తరగతి సెక్షన్ క్లర్క్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభంజనం సృష్టించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





**మాడ్గుల ఏప్రిల్ 30( క్రైమ్ మిర్రర్):** మాడ్గుల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు మండల ఇంచార్జ్ విద్యాధికా సర్దార్ నాయక్ చెప్పారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షలలో మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రాజమోని అశ్విని 565/600 మార్కులతో మండల టాపర్ గా నిలువగా, అదే పాఠశాలకు చెందిన మారం సౌమ్యశ్రీ 560/600 మార్కులతో ద్వితీయ స్థానం, తృతీయ స్థానంలో కూడా అదే పాఠశాలకు చెందిన పాలకూర్ల స్పందన,సామల రమ్యశ్రీ 559/600 నిలిచారు. ప్రథమ ద్వితీయ,తృతీయ స్థానాలు ఇర్విన్ విద్యార్థులు కైవసం చేసుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లండం పర్వతాలు,ఉపాధ్యాయులు,హర్షం వ్యక్తం చేశారు. మండలంలో 452 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 415 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల పలువురు విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ మండల విద్యాధికారి సర్దార్ నాయక్ కు,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# ఉద్యమకారుడికి దక్కిన అరుదైన గౌరవం

- డాక్టరేట్ కు ఎంపికైన ఉద్యమకారుడు బత్తుల సోమయ్య

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** హైదరాబాదులో రవీంద్రభారతిలో జరిగిన న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారుడు ఖమ్మం జిల్లాకు చెందిన బత్తుల సోమయ్య కు అరుదైన గౌరవం దక్కింది. డాక్టర్ జోసెఫ్ పాలంగి చే ప్రధానం చేయబడింది డాక్టరేట్ పొందిన సందర్భంగా టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రపోల్ రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి చంద్రన్న ప్రసాద్ రాజేంద్రప్రసాద్ భోగి పద్మ మచ్చ పద్మ డోలక్ యాదగిరి సోమన్న కుటుంబ సభ్యులు బత్తుల పంకజ కొండపర్తి సాంబశివరావు భవిత పక్రుద్దీన్ రామస్వామి రాజేష్ వెంకటేశ్వర్లు అశోక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


# లింగోజిగూడెం ప్రభుత్వ పాఠశాలలో 100% ఫలితాలు

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2024 - 25 విద్యా సంవత్సరం పదవ తరగతిలో 9 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 9 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి 100% ఫలితాలు సాధించారని తెలిపారు. విద్యార్థిని బట్టు అనూష 503/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాధవరెడ్డి, అరుణ, పురుషోత్తమ చారి, విజయలక్ష్మి, రమేష్ రెడ్డి, బండి అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్ లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. లింగోజిగూడెం పాఠశాలలో 100% ఫలితాలను సాధించినటువంటి విద్యార్థులను, విజయానికి కారకులైన ఉపాధ్యాయులను గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు అభినందించారు.



# పది ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల విజయ ప్రభంజనం

- 100 శాతం ఫలితాలు సాధించిన లక్కారం ఆదర్శ పాఠశాల
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ అజారయ్య




**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం విడుదలైన 2024 -25 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం, లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల పది ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించింది. 1) గంగ చౌదరి 538/600, 2) కొండెం ఐశ్వర్య 537/600, 3) బొల్లమోని సిరి 535/600, 4) ఆర్ రుచిత 535 /600 మార్కులను విద్యార్థినీలు సాధించినట్లు ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ అజారయ్య తెలిపారు. మొత్తం 78 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కాగా 78 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఆజారయ్య, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# వేములపల్లి మండల టాపర్ గా ఆమనగల్లు విద్యార్థిని

- పది ఫలితాలలో మెరిసిన పేదింటి ఆణిముత్యం ఆకాంక్ష
- క్రమశిక్షణకు మారుపేరుగా ఆమనగల్ పాఠశాల



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** లక్ష్యంతో చదివితే విజయం తథ్యమని వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నర్సింగోజు ఆకాంక్ష నిరూపించింది. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 546 సాధించి మండల టాపర్ గా నిలిచింది. దీంతో విద్యార్థి ఆకాంక్షకు సోషల్ మీడియా ద్వారా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మంచి సాధనను అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగిశ్వర్, ఉపాధ్యాయుల బృందానికి, పీఈటీ అనంతుల పుల్లయ్యకు తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నర్సింగోజు కవిత - ఆచారి మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించిన ఉపాధ్యాయుల బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ప్రవేట్ పాఠశాలలో డబ్బు నిలువు దోపిడీ తప్ప విద్య లభించదని పేర్కొన్నారు. ఆమనగల్ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అన్నారు...

# ఉపముఖ్యమంత్రి వ్యాఖ్యలు సమర్థనీయం

- ఎంపీ చామలకు చులకన భావము తగదు.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి :** ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ నేతలు పాకిస్థాన్ వెళ్లాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు సమర్ధనీయమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నలుగురు ఉగ్రవాదులు వచ్చి కాల్చిపోతే ఇంతవరకు తీవ్రవాదులను మోడీ ఎందుకు పట్టుకోలేదని చులకన భావంతో మాట్లాడిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రోజు భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లో కాల్పులు జరిగేవని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భారత సైనికులకు స్వేచ్ఛను ఇవ్వకపోవడం వల్ల నిత్యం భారత సైనికులు కాల్పులకు గురయ్యేవారని కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక శత్రుదేశాలతో పోరాడడానికి సైనికులకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడంతో నేడు సరిహద్దు ప్రాంతంలో పహార కాస్తున్న సైనికులు ఆత్మస్థైర్యంతో శత్రువులకు ఎదురు నిలిచి పోరాటం చేస్తూ శత్రుదేశ సైనికులను మట్టికరిపిస్తున్నారని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ నాయకులు భారత సైనికులు చేసిన సర్జికల్ స్ట్రైక్ ను తప్పుపట్టడం భారతీయ ఆచార సంప్రదాయాలకు వ్యతిరేకంగా మాట్లాడి కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ భారతమాత అంటే ఎవరని అసలు భారతమాత ఉందా అంటే మరో కాంగ్రెస్ నేత ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ దేశంలో ఉన్న భారతీయులందరికీ భారతమాత తల్లి అయితే మరి తండ్రులు ఎంతమంది అని ప్రశ్నించారని మరో కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ నేను పాకిస్థాన్ను ప్రేమిస్తా అని బాహాటంగా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలందరికీ హృదయాలను గాయపరిచాయని అన్నారు. ప్రస్తుతం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అదే కోవలో మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. జమ్మూ కశ్మీర్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం వైఫల్యం వల్లనే ఉగ్రవాదులు హిందూ పర్యాటకులపై కాల్పులు జరిపారని ప్రపంచంలో పాకిస్థాన్ ను ఒంటరిని చేయడానికి మోడీ గారు పట్టు బిగించిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. 26/11 ముంబయి కాల్పుల్లో శిక్ష పడిన కసబ్ ను కాపాడడానికి అర్ధరాత్రి సుప్రీం కోర్టు తలుపులు తెరిపించిన ఘనత తహవూర్ రాణాకు కూడా హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్న ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని దుయ్యబట్టారు. భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా కాశ్మీర్ లో ఉగ్రవాదులు రాహుల్ ను కలిసి మాట్లాడాలని ఎందుకు కోరుకున్నారో ఎంపీ చామల సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



# పదవ తరగతి ఫలితాల్లో గుండాల మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

- గుండాల మండలంలో టాపర్ల వివరాలు

**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా :** పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల ఫలితాలలో 98.5 శాతం ఉత్తీర్ణత సాధించారు బాలురు 115 మందికి 112 మంది ఉత్తీర్ణత అయ్యారు 134 మంది బాలికలు పరీక్షకు హాజరు కాగా132 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు పదవ తరగతి ఫలితాల్లో స్థానిక పీఎం మెడల్ స్కూల్ గుండాల విద్యార్థులు సత్తా చాటారు పాఠశాలలో చదువుతున్న చిటుకుల శివ 557/600 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు రొయ్యల వెన్నెల 538/600 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు పొన్నగాని శ్రావ్య 530/600 తృతీయ స్థానంలో నిలిచారు పాఠశాల మొత్తంలో 99 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రాము ఉపాధ్యాయ బృందం అభినందించారు.







# పదవ తరగతి ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత

**వాజేడు, ఏప్రిల్ 30, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా వాజేడు మండలంలో పదవ తరగతి విద్యార్థులు 123 మంది విద్యార్థులు ఉండగా అందరూ హాజరై పరీక్షలను రాసి 123 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో మండలంలో 100% ఉత్తీర్ణత పొంది నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జడ్పీహెచ్ఎస్ వాజేడునాగారం పాఠశాల విద్యార్థిని రుద్ర రోషిని 563/600 మార్కులను సాధించి ఆ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఏజిహెచ్ఎస్ పెద్దగొల్లగూడెం పాఠశాల విద్యార్థిని 541 మార్కులను సాధించి ఆ పాఠశాల టాపర్ గా నిలిచింది. టిడబ్ల్యూ ఏహెచ్ఎస్ పేరూరు పాఠశాల విద్యార్థి తోట బాను చరణ్ 511 మార్కులను సాధించి ఆ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అలాగే కేజీబీవీ వాజేడునాగారం పాఠశాల విద్యార్థిని కర్నే దీప్తి 510 మార్కులతో ఆ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



రుద్ర రోషిని 563/600

# నీట్ యుజి ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలి- కలెక్టర్ ఇలా త్రిపాఠి.

- నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలంటూ అధికారులకు సూచన..
- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సూచనలను తుచా తప్పకుండా పాటించాలి.



**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):** మే 4వ తేదీన నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్)అండర్ గ్రాడ్యుయేషన్ 2025 ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.. నీట్ యూజీ-2025 ప్రవేశ పరీక్ష నిర్వహణపై బుధవారం తన చాంబర్ లోనిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా నీట్ ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలన్నారు.. నీట్ ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని, జిల్లాలో 2048 మంది అభ్యర్థులు నీట్ ప్రవేశ పరీక్ష రాయనున్నారని, ఇందుకు గాను, నల్గొండ జిల్లా కేంద్రంలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. నాలుగు పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చేయవలసిన, చేయకూడని పనులపై జిల్లా కలెక్టర్ స్పష్టంగా వివరంగా తెలియజేసారు.. ఆమె చెప్పిన వివరాల ప్రకారం, అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని, మధ్యాహ్నం 1:30 తర్వాత ఎవరిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని, అభ్యర్థులు అడ్మిట్ కార్డులో ఉన్న సూచనలు అన్నింటిని తుచా తప్పకుండా పాటించాలన్నారు.. ముఖ్యంగా అభ్యర్థులు ఆభరణాలు, భారీ దుస్తులు, బూట్లు ధరించి పరీక్ష కేంద్రంలోకి రాకూడదన్నారు.. అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో ఒకటి, 4 ఐ 6 పోస్ట్ కార్డు సైజు కలర్ ఫోటోతో రావాలన్నారు.. గుర్తింపు కోసం డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్ లేదా కళాశాల జారీ చేసిన గుర్తింపు కార్డు, ఇతర ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలని సూచించారు.. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని, జామెట్రిక్ బాక్సులు, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్, వాలెట్, రిస్ట్ వాచ్, కెమెరా, బెల్టు, గూగుల్స్, ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్, పెన్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, లాగ్ టేబుల్, క్యాలిక్యులేటర్లు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదన్నారు. పెన్నులు పరీక్ష కేంద్రంలోనే ఇవ్వడం జరుగుతుందని, నీట్ పరీక్ష పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్ష నిర్వహించే రోజు పరీక్ష కేంద్రాల పరిధిలో పూర్తి బందోబస్తుండాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలతో పాటు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని, నీట్ పరీక్ష కోసం ప్రత్యేకించి వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను ఆమె ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడ ఎలాంటి తప్పు జరగకుండా పరీక్షలను సీరియస్ గా తీసుకొని నిర్వహించాలన్నారు. అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ఒకరోజు ముందే వెళ్లి చూసుకోవాలని అన్నారు.. అడ్మిట్ కార్డులో లొకేషన్ తో సహా ముద్రించడం జరుగుతుందని, అందువల్ల అభ్యర్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకుని పరీక్షలను సవ్యంగా రాయాలని తెలిపారు.. నీట్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1442

ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజకుమార్, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరాంరెడ్డి, నీట్ పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నల్ల బెల్లం తరలిస్తున్న కార్ పట్టివేత

**వాజేడు, ఏప్రిల్ 30, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరునాగరం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు వెంకటాపురం సీఐ బండారి కుమార్ అద్వర్యంలో వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్ పోలీస్ సిబ్బందితో మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామంవద్ద 163వ జాతీయ రహదారిపై బుధవారం వాహనాల తనిఖీలు చేస్తుండగా %ూూ 16దీచీ% 0077 నెంబర్ గల కార్ అనుమానస్పదంగా రావడంతో ఆపగ తప్పించుకొని వెళ్లే ప్రయత్నం చేయడంతో ఎస్ఐ రాజ్ కుమార్ కార్ ను వెంబడించి ఆపి చూడగా అందులో 2 క్వింటలా నల్లబెల్లం, 20 కేజీల పటిక పట్టు పడడంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి కార్, నల్ల బెల్లం, పటికలను స్వాదీనపర్చుకొని వాజేడు పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన నిందితులు వాజేడు మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన ముప్పిరి రాంకుమార్(38), మండపాక గ్రామానికి చెందిన చిచ్చడి శరత్(25), వెంకటాపురం మండలంలోని పాత్రపురం గ్రామానికి చెందిన బట్ట శ్రీను అను నిందితుల వద్ద దొరికిన నల్ల బెల్లం విలువ 84 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు గంగాధర్, చంద్రప్రకాష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో సిటీ సెంట్రల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం.



**కోదాడ : ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్ ):** సిటీ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రకటించిన ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు ఎస్ కే. ఉబేద్ 561 మార్కులు, పి.హస్సిని 560 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సాధారణ విద్యార్థులతో అద్భుతమైన ఫలితాలు సాధించడం మా ప్రత్యేకత అని నయానగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు .ఈ కార్యక్రమంలో విజన్ కళాశాల ప్రిన్సిపల్ జి. సైదులు, ఎస్.కె అంజాద్ డైరెక్టర్స్ , ఎస్.కె షరీఫ్, ఎస్. అశోక్, ఎస్. సైదిరెడ్డి, మరియు అధ్యాపకులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వి ఒలంపియాడ్ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ ఎస్ఎస్ సి ఫలితాల్లో ప్రభంజనం.



**కోదాడ : ఏప్రిల్ 30(క్రైమ్ మిర్రర్ ):** కోదాడ పట్టణంలోని ఎస్ వి ఒలంపియాడ్ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ లోని విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు మొదటి ర్యాంక్ బట్టు త్రిష 554, రెండవ ర్యాంక్ బైరబోయిన పూజిత 548, మూడవ ర్యాంక్ గుగులోతు విష్ణు 539 లు సాధించారు. ఈ సందర్భంగా ఎస్ విస్కూల్ కరస్పాండెంట్ ముత్తినేని సైదేశ్వర రావు, ప్రిన్సిపల్ వల్లి పద్మ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# పదవ తరగతి ఫలితాల్లో జయ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం.




**కోదాడ : ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్ ):** పదవ తరగతి ఫలితాల్లో కోదాడ జయ స్కూల్ ప్రభంజనం బుధవారం ప్రకటించిన ఫలితాలలో 98 విద్యార్థులలో 580 పైగా ముగ్గురు 570 ఆరుగురు, 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 20 మంది,60 విద్యార్థులు ప్రతిభను కనపరిచారు పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 98 విద్యార్థులలో 98 మంది విద్యార్థులు పాసైనారు . వీరిలో కే. శరణ్య 586 ఫస్ట్ ర్యాంక్, శ్రీ హర్షవర్ధిని 583 సెకండ్ ర్యాంక్, ఏ వేద 580 మూడవ ర్యాంక్ సాధించారు. ప్రతి పని కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను కృషిచేసిన అధ్యాపక బృందాన్ని మరియు సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి, జ్యోతి, జెల్లా, పద్మ ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణులు అభినందించారు .

# కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభం - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియా కు ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. కార్మికులు దేశ నిర్మాణ శిల్పులని వారి శ్రమ లేకుండా అభివృద్ధి అసాధ్యమని పేర్కొన్నారు. కార్మికులు పని చేసే ప్రతిచోటా వారి వంతు శ్రమ, అంకితభావం నిండి ఉందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులా పనిచేసే ఈ వర్గాన్ని గుర్తించి, వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పదిహేను, పదిహేడవ లోక్ సభల్లో తాను కార్మికుల హక్కుల కోసం, సింగరేణి సమస్యలు పైన లోక్ సభలో మాట్లాడటం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల కోసం అనేక అభివృద్ధి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే అసంగటిత రంగ కార్మికులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి వారికి సహాయం చేసే విధంగా నాడు అనేక కార్యక్రమాలు




చేపట్టడం గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు. ఇప్పటికీ పలు రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. కార్మికుల పట్ల ఉన్న అసమానతలు తొలగించేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని, కార్మికుల శక్తిని గౌరవించడమే నిజమైన అభివృద్ధికి నాంది అని అన్నారు. దేశ అభివృద్ధికి జీవనాధారమైన వారిని గౌరవించడం, వారికో భద్రమైన జీవితం కల్పించడం తో పాటు వారి జీవితాల్లో వెలుగు నింపాల్సిన అవసరం ఉందని అని నామ స్పష్టం చేశారు.

# మైనారిటీ గురుకుల విద్యార్థుల విజయకేతనం

- **10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, అంకిరెడ్డి గూడెం గ్రామ పరిధిలోని మైనారిటీ గురుకుల పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 2024 -25 విద్య సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. ఫలితాలలో పాఠశాల విద్యార్థులు ఆర్. సంతోష్ 560/600, ఏ. శ్రీనివాస్ 557/600, పి. అనిల్ 552/600 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో తమ పాఠశాల 100% ఫలితాలు సాధించడం మరింత ఉత్సాహాన్ని కలిగించిందని ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ పేర్కొన్నారు. పేద విద్యార్థులు అమోఘ




ఫలితాలు సాధిస్తూ రావడం పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఆర్ ఎల్ సి జి. శ్రీకాంత్, డి.ఎం.డబ్ల్యు.ఓ యాదయ్య లు విద్యార్థులను, ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ప్రిన్సిపల్ ను, ఉపాధ్యాయులను అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వం కర్రెగుట్టల ఆపరేషన్ ఆపాలి

- **మావోయిస్టులను, ఆదివాసులను అన్యాయంగా చంపుతున్నారు**
- **సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ**

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 30(క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో కర్రెగుట్టల ను చుట్టుముట్టి మావోయిస్టులను ఆదివాసులను చంపుతున్నారని తక్షణమే ఆపివేయాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతియుతంగా చర్యలు జరపాలన్నారు. ఛత్తీస్ గడ్ కర్రెగుటలలో సహజ ఖనిజం పెద్ద ఎత్తున ఉన్నాయని వాటిని ప్రైవేట్ వారికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదని మండిపడ్డారు. రాచకొండ ప్రాంతంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉంది రాష్ట్ర ప్రభుత్వం శివన్న గూడెం, చర్లగూడెం రిజర్వాయర్ ప్రాజెక్టులు పూర్తి చేసి రాచకొండ ఎత్తి పోతల ద్వారా ఇక్కడ ప్రాంత ప్రజలకు నీరు




అందిస్తే రైతులు సంతోషపడతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు, రైతు భరోసా,ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. గ్రామ గ్రామాన కార్మికులంతా మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి,సిపిఎం నాయకులు శ్రీనివాస్,దొనూరు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల హక్కులను కాపాడాలి

- **ఏఎస్పి ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షుడు టింగ బుచ్చయ్య**



**వాజేడు, ఏప్రిల్ 30, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండల ఏఎస్పి అధ్యక్షుడు లొడిగ నరసింహారావు అధ్యక్షతన పేరూరు గ్రామంలో ఆ సంఘం నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షుడు టింగ బుచ్చయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలపై కుటిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసి జీవన విధానాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల మనగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆదివాసుల రక్షణకై మాట్లాడవలసిన ఆదివాసి రాజకీయ నాయకులు వారి వారి పార్టీల అజెండానే మోస్తున్నారు తప్ప ఆదివాసి జాతి మనుగడ గురించి మాట్లాడే రాజకీయ నాయకులు కరువయ్యారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో మన హక్కులు, చట్టాలను, రిజర్వేషన్ ను, మనుగడను మనమే కాపాడుకోవాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వాజేడు మండల కార్యదర్శి కుర్సం సుధాకర్, బొగ్గుల ప్రశాంత్, లొడిగ చిన నరసింహారావు, రాజేష్, రఘు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాత్మా బసవేశ్వర ఆశయాలు అందరికీ ఆదర్శనీయం.... జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** శ్రీ మహాత్మా బసవేశ్వర ఆశయాలు మనందరికీ ఆదర్శనీయమని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గుడికందుల జ్యోతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహాత్మా బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ కమ్యూనిటీ, బీసీ కమ్యూనిటీకి చెందిన టి.వి. ప్రసాద్, కె. కోటేశ్వర రావు, శర్మ, మల్లయ్య, వీరభద్రం, రాజ్యలక్ష్మి, భార్గవి, ఏ.బి.సి.డి.ఓ. మందుల ఈదయ్య, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, మసీదుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి శ్యామ్ సుందర్ రెడ్డి తనయుడు మర్రి వంశీధర్ రెడ్డి వివాహ వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్థ వెంకట్ రెడ్డి లు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, మహేష్ యాదవ్, శివ రెడ్డి, పిసాటి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భరత్ చంద్ర కు శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి జిల్లా కలెక్టర్

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం లోని కంకణాల గూడెం గ్రామ పంచాయతీ శేరిగూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్ర పదవ తరగతి మార్కులు విడుదలైన సందర్భంగా 73% ఉత్తీర్ణత పొందిన భరత్ చంద్ర కుటుంబానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ఫోన్ లో మాట్లాడుతూ దత్తత తీసుకోవడంతో విద్యార్థి చదువు కోసం ప్రతినెల అతను చదువు బాగోగులను తెలుసుకొని రాత్రి నిద్ర నిర్వహించి కుటుంబానికి నిత్యవసర సరుకులను అందించి అండగా నిలబడడం జరిగింది.కాబట్టి నాకు ఇచ్చిన ప్రకారం మాట నిలబెట్టుకొని మార్కులు సాధించాడు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మా కొడుకుని కష్టపడి చదివించి చదువు బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. భరత్ చంద్ర కూడా నన్ను కష్టపడి చదివేలా బాధ్యతలు తీసుకున్న మా అమ్మకి, గురువులకు జిల్లా కలెక్టర్ కి ధన్యవాదములు తెలియజేశారు



# అంతరాష్ట ఖరీదైన మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్

- వివరాలు వెల్లడించిన జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):** గత కొన్ని రోజులుగా వరుసగా తెలంగాణలోని దామరచర్ల, నల్గొండ పట్టణం, నార్కట్పల్లి, ఇబ్రహీంపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మార్టూర్, పొన్నూరు పట్టణాలలో రాత్రి సమయంలో ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిల్ల దొంగతలనాలకు పాల్పడుతున్న ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపిన వివరాల ప్రకారం, గత కొన్ని రోజులుగా ఖరీదైన మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతూ, సంచలనం కలిగించిన నేరస్తులను వాడపల్లి పోలీసులు ఛాలెంజింగ్ గా తీసుకొని నేరాలకు పాల్పడుతున్న ముఠాను, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో, మిర్యాలగూడ రూరల్ సిఐ, పిఎన్డి ప్రసాద్, సీసీఎస్ సీఐ డానియల్ కుమార్ ఆధ్వర్యంలో, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, వారి సిబ్బంది, సీసీఎస్ సిబ్బంధి సహకారంతో, వరుస నేరాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని, తదుపరి నేరాలు జరగకుండా అడ్డుకొని, అద్భుతమైన ప్రతిభతో పోలీస్ లపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నల్లగొండ పోలీసులు మరింత పెంచారని ఎస్పి అన్నారు.. నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీస్ లకు పట్టుబడుతామనే భయాన్ని నేరస్తులకు కలిగించామని అన్నారు.. వీరి నుండి 2650000 రూపాయల విలువ కలిగిన 14 ఎక్స్పెన్సివ్ మోటార్ సైకిల్ లను స్వాధీన పరుచుకున్నామని తెలిపారు.. వీరిపై వాడపల్లి పోలీస్ స్టేషన్ లో 3 కేసులు, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 2 కేసులు, నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో 1 కేసు, నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ లో 1 కేసు, నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ లో 2 కేసులు, ఇబ్రహీంపట్టణం పోలీస్ స్టేషన్ లో 1 కేసు, మార్టూర్ పోలీస్ స్టేషన్ లో 2 కేసులు, పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో 1 కేసు నమోదు చేసినట్లు, రాజమండ్రి పట్టణంలో 1 కేసు నమోదు చేయవలసి ఉన్నదని వెల్లడించారు. ఈ కేసులలో ఏ1గా నలమాలయెర్రబ్బాయి అలియాస్ లూథర్ (చిలుకలూరిపేట, గుంటూరు జిల్లా) ఏ2గా గుంజి అంకమ రావు (కావూరు గ్రామం, చిలుకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా) ఏ3గా మట్టిపల్లి శ్రీకాంత్ (పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లా)లపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు.. ఈ ముగ్గురు నేరస్తులలో ఏ1 లూథర్ అనేవ్యక్తి, గత మూడు సంవత్సరాలుగా నల్గొండ జిల్లాలోని దామరచర్ల, నల్గొండ పట్టణం, నార్కట్పల్లి, ఇబ్రహీంపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్టూర్, పొన్నూర్ పట్టణాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, జన సంచారం గల హోటలు, వైన్స్ ల



వద్ద రాత్రి సమయంలో ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిల్ లను, టార్గెట్ చేసుకొని తన వద్ద గల ఏదైనా పాత "కీ" తో ఓపెన్ చేసి దొంగిలించుకొని పోయి, తన స్నేహితులైన మిగిలిన ఇద్దరు వ్యక్తులతో కలసి వాటిని తక్కువ ధరకి అమ్ముకొని అట్టి డబ్బులతో జల్సాలు చేసేవారని తెలిసింది.. నేర పరిశోధనలో భాగంగా బుధవారం తెల్లవారు జామున వాడపల్లి ఎస్ఐ తన సిబ్బంధితో కలసి, వాడపల్లి గ్రామ శివారులోని తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేయుచుండగా, అదే సమయంలో మొదటి ఇద్దరు నేరస్థులు గతంలో మాదిరిగానే దొంగిలించిన మోటార్ సైకిల్ ను అమ్మడానికి, గుంటూరు వైపునకు వెళ్తుండగా, అదే సమయంలో ఎస్ఐ వారిపై అనుమానం కలిగి, పట్టుబడి చేసి అనంతరం వారి ముగ్గురి వద్ద నుండి కలిపి 14 మోటార్ సైకిల్ లను స్వాధీన పరుచుకున్నారు. ఈ ముగ్గురు నేరస్తులు గతంలో నల్గొండ జిల్లాలో (66) మోటార్ సైకిల్ లను ఛేదించిన కేసులలో కూడా నేరస్తులుగా ఉన్నారని విచారణలో తెలిసింది. ఈ ముగ్గురు వ్యక్తులు ప్రస్తుతం (14) మోటార్ సైకిల్ లతో పాటు మరొక (22) మోటార్ సైకిల్ లను కూడా దొంగిలించినట్లుగా తమ నేరాన్ని ఒప్పుకున్నారు. అనంతరం పోలీస్ కస్టడీ లో భాగంగా మిగిలిన 22మోటార్ సైకిల్ లను కూడా చేదిస్తామని తెలిపారు. ఈ కేసులను చేధించి ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగేలా చేసిన మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ డానియెల్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, వారి సిబ్బంది సతీశ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, రషీద్ లతో పాటు, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, సిబ్బంది రాంప్రసాద్, పుష్పగిరి, శ్రీనివాస్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ ప్రకటించారు..

# కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 30(క్రైమ్ మిర్రర్):** కేంద్రం ప్రభుత్వం జనగణన పాటు కులగణన కూడా చేయడం హర్షించదగ్గ విషయం అని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమళ్ళకార్తీక్ గౌడ్ అన్నారు. ఆయన మీడియా తో మాట్లాడుతూ పలించిన బీసీల పోరాటం ఇప్పటికైనా గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు. బీసీ సంక్షేమ సంఘంజాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని పెద్ద ఎత్తున ఎప్రిల్ 2 న ఢిల్లీలో చేసిన బీసీలు ధర్నా చేయడం జరిగింది. దీని తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇటీవలే కుల గణన ఆధారంగా బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసింది. అలాగే బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరగడంతో కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్లో జనగణలో కులగనన చేస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ఇప్పటికైన సామజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, తెలంగాణలో 42%, బీహార్ లో 65% రిజర్వేషన్లకు కేంద్రం ఆమొందించాలి. దేశవ్యాప్తంగా కులగణన మొదలు పెట్టి, బీసీ రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం పెంచే వరకు దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేదిలేదు అని అన్నారు.

